బ్రహ్మోత్సవాలకు రండి

ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డికి ఆహ్వాన పత్రిక అందజేత

కడ్తాల్, జనవరి 28: తలకొండపల్లి మండల పరిధిలోని వెల్జాల్ గ్రామంలో వెలసిన లక్ష్మీనర్సింహాస్వామి బ్రహ్మోత్సవాలు ఫిబ్రవరి 7వ తేదీ నుంచి మూడు రోజులపాటు జరుగనున్నాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్‌కుమార్ రెడ్డిని ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు మంగళవారం కలిసి బ్రహ్మోత్సవాలకు సంబంధించిన ఆహ్వాన పత్రికను అందజేశారు. బ్రహ్మోత్సవాల్లో పాల్గొనాలని కోరుతూ ఎమ్మెల్సీకి ఆహ్వాన పత్రికను అందజేసినట్లు కమిటీ సభ్యులు తెలిపారు. ఎమ్మెల్సీని కలిసిన వారిలో ఆలయ ధర్మకర్త శ్రీనివాస్‌మూర్తి, మాజీ ఎంపీటీసీ అంబాజీ, ఆలయ కమిటీ సభ్యుడు వెంకట్‌రెడ్డి, నాయకులు అశోక్ బాబు, నర్సింహ ఉన్నారు.

మాలమహానాడు కమిటీ ఎన్నిక

కేశంపేట, జనవరి 28: మాలమహానాడు కేశంపేట మండల కమిటీని జిల్లా అధ్యక్షుడు భీం ఆధ్వర్యంలో మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో అధ్యక్షుడిగా మహిపాల్, ప్రధాన కార్యదర్శిగా గాలయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికైన కమిటీకి నియామకపత్రం అందజేసి మాట్లాడారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహేశ్‌మాల, షాద్‌నగర్ టౌన్ అధ్యక్షుడు శ్రీను, ఫరూఖ్‌నగర్ మండల అధ్యక్షుడు శేఖర్, నాయకులు రామచందర్, రాజు, కుమార్, శ్రీకాంత్, హరికృష్ణ, శ్రీశైలం, వెంకటయ్య పాల్గొన్నారు.

సన్నాహక సదస్సుకు తరలిన ఎమ్మార్పీఎస్ నేతలు

మహేశ్వరం మండల కేంద్రానికి తరలుతున్న కడ్తాల్ మండల ఎమ్మార్పీఎస్ నాయకులు

కడ్తాల్, జనవరి 28: ఫిబ్రవరి 7న హైదరాబాద్‌లో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న 'లక్ష డప్పులు-వేయి గొంతుల' మహా ప్రదర్శనను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు రమేశ్ కోరారు. ఈ మేరకు మంగళవారం మహేశ్వరం మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా సన్నాహక సమావేశానికి కడ్తాల్, తలకొండపల్లి మండలాల నుంచి ఎమ్మార్పీఎస్ నాయకులు భారీగా తరలివెళ్లారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. ఎస్సీ వర్గీకరణ చేపట్టే వరకు ఉద్యమాలను తీవ్రతరం చేస్తామని వారు హెచ్చరించారు. తరలిన వారిలో ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షుడు నరేశ్, సీనియర్ నాయకులు నర్సింహ, దాసు, లక్ష్మయ్య, కృష్ణ, రమేశ్, కుమార్ ఉన్నారు.

విగ్రహాల ఏర్పాటు అభినందనీయం

ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలీ శ్రీనివాస్‌రెడ్డి

ఆమనగల్లు, జనవరి 28: పట్టణంలోని కాటమయ్య దేవాలయ ఆవరణలో గౌడ సంఘం నాయకులు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్, ఆంజనేయస్వామి విగ్రహాల ఏర్పాటు చేయడం అభినందనీయమని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలీ శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ అన్నారు. ఈ నెల 30, 31 తేదీల్లో విగ్రహాల ఏర్పాటు ఆహ్వాన పత్రికలను వారికి మంగళవారం గౌడ సంఘం నాయకులు అందజేశారు. వారి వెంట తాలూకా గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, కంఠమహేశ్వర దేవాలయ చైర్మన్ అల్లాజీగౌడ్, ఉపాధ్యక్షుడు యాదయ్యగౌడ్, మండల అధ్యక్షుడు నిరంజన్‌గౌడ్, గౌడ సంఘం నాయకులు సతీశ్, పాండు ఉన్నారు.

క్యాన్సర్ నివారణకు ముందస్తు పరీక్షలు అవసరం

తుర్కయాంజాల్, జనవరి 28 : క్యాన్సర్ నివారణకు ముందస్తు పరీక్షలు, సత్వర చికిత్స అవసరమని లయన్స్ క్లబ్ ఆఫ్ రాగన్నగూడ అధ్యక్షుడు సామ భీంరెడ్డి అన్నారు. మంగళవారం తుర్కయాంజాల్ మున్సిపాలిటీ పరిధి మన్నెగూడలోని బస్తీ దవాఖానలో సియాన్ క్యాన్సర్ క్లినిక్ హాస్పిటల్ సౌజన్యంతో లయన్స్ క్లబ్ ఆఫ్ రాగన్నగూడ ఆధ్వర్యంలో ఉచిత క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సామ భీంరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ క్యాన్సర్ బారిన పడకుండా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ రాగన్నగూడ ప్రధాన కార్యదర్శి అంజిరెడ్డి, కోశాధికారి శంకరయ్య గౌడ్, నాయకులు మహేందర్‌రెడ్డి, వెంకటేశ్వర్‌రావు, గుత్తా మహేందర్‌రెడ్డి, శ్యామ్ ప్రసాద్ రెడ్డి, యాదగిరి గోపాల్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి సుధాకర్‌రెడ్డి, లావణ్య, సుజాత పాల్గొన్నారు.

ప్రాణాల భద్రతకు హెల్మెట్..

హెల్మెట్ ధరించని వారిపై కఠిన చర్యలు

ఇబ్రహీంపట్నం ట్రాఫిక్ సీఐ గురునాయుడు

వాహనదారులకు అవగాహన కల్పిస్తున్న ట్రాఫిక్ సీఐ గురునాయుడు, సిబ్బంది (ఫైల్)

ఇబ్రహీంపట్నంరూరల్, జనవరి 28 : ఉరుకులు..పరుగుల జీవితంలో వేగానికి ఉన్న ప్రాధాన్యత భద్రతకు ఇవ్వకపోవడంతో భారీ మూల్యం చెల్లించక తప్పడంలేదు. చిన్నపాటి నిర్లక్ష్యం వల్ల నిండు ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయి. రోడ్డు ప్రమాదంలో హెల్మెట్ లేకపోవడంతో చాలామంది అక్కడికక్కడే మృతిచెందిన, గాయాలైన సందర్భాలు నిత్యం చూస్తూనే ఉన్నాం. అవగాహన లేని వాహనదారుల నిర్లక్ష్య ధోరణి కారణంగా ప్రయాణం వెంట ప్రమాదాలు చోటుచోసుకుంటున్నాయి. ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటే రోడ్డు ప్రమాదాల విషయంలో ప్రాణాలు కోల్పోయే పరిస్థితి ఉండదని వాహనాల తయారీదారులు, రవాణాశాఖ అధికారులు, ట్రాఫిక్ పోలీసులు చెబుతున్నప్పటికీ గమ్యానికి త్వరగా చేరుకోవాలనే ఆతృతతో హెల్మెట్ వాడకాన్ని విస్మరిస్తున్నారు. ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు మెదడుకు దెబ్బ తగిలినచోట ఉన్న మొదడు కణాలుగా పిలిచే న్యూరాన్లు నశిస్తాయి. దీనివల్ల అవయవాలు శాశ్వతంగా చచ్చుబడిపోతాయి. కాబట్టి తలకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని వైద్యనిపుణులు చెబుతున్నారు.

హెల్మెట్ వాడకంపై చట్టం..

ద్విచక్రవాహనదారులు హెల్మెట్ కచ్చితంగా పెట్టుకోవాలని మోటారు వాహనాల చట్టం 1998లోని 129, 177సెక్షన్లు చెబుతున్నాయి. దీని ప్రకారంగా ఎవరైనా హెల్మెట్ ధరించకపోతే జరిమానా విధించే అవకాశాలున్నాయి. పదేపదే వాహనదారుడు హెల్మెట్ లేకుండా జరిమానా పడుతుంటే డ్రైవింగ్ లెసెన్స్ శాశ్వతంగా రద్దుచేసే అవకాశముంటుంది. నేటి యువత హెల్మెట్ పెట్టుకోవడాన్ని భారంగా ఫీలవుతూ.. రోడ్డు ప్రమాదాలకు గురై తమ నిండు ప్రాణాలను బలిచేసుకుంటున్నారు. ప్రభుత్వం 1998లో తీసుకువచ్చిన చట్టం ప్రకారం హెల్మెట్ ధరించనివారిపై చర్యలు తీసుకుంటుంది. రాష్ట్రంలో ఈ చట్టాన్ని తెలంగాణ ప్రభుత్వం మరింత పటిష్టం చేస్తుంది.

నాణ్యమైన హెల్మెట్ ఉపయోగించాలి

నాసిరకం హెల్మెట్ పెట్టుకుంటే ప్రమాద తీవ్రతను ఏమాత్రం తగ్గించలేవన్న విషయాన్ని గుర్తు పెట్టుకోవడంతో హెల్మెట్ కొనుగోలు చేసే సమయంలో జాగ్రత్తలు పాటించాల్సిన అవసరం ఉంది. తలకు ధరించినప్పుడు స్ట్రాప్ తీసుకునేందుకు, పెట్టుకునేందుకువీలుగా ఉండాలి. ప్రధానంగా డిపార్ట్‌మెంట్ ఆఫ్ ట్రాన్స్‌పోర్టేషన్ ఐఎస్ఐ అనుమతులు పొందిన కంపెనీల హెల్మెట్‌లు ధరించాలని రవాణాశాఖ అధికారులు సూచిస్తున్నారు.

హెల్మెట్ వల్ల కలిగే ఉపయోగాలు..

హెల్మెట్ వాడటం వల్ల ప్రమాదాలు జరిగినా తలకు అయ్యే గాయాల తీవ్రతను తగ్గిస్తుంది.
ప్రమాదంలో ప్రాణాపాయం నుంచి 98శాతం బయటపడొచ్చు. అదే విధంగా దుమ్ము, దూళీ, ఎండ నుంచి రక్షణ కల్పిస్తుంది.

ప్రతిరోజూ అవగాహన కార్యక్రమాలు..

ద్విచక్రవాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ తప్పనిసరిగా వాడాలి. హెల్మెట్ లేకుండా వచ్చే ద్విచక్ర వాహనదారుల వాహనాలకు రిజిస్ట్రేషన్ చేయడం లేదు. రిజిస్ట్రేషన్ సమయంలో హెల్మెట్ వాడకంపై వాహనదారులకు అవగాహన కల్పిస్తున్నాం. హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తే మోటారు యాక్ట్ చట్టంకింద జరిమానా విధించటంతో పాటు వాహనాన్ని సీజ్ చేస్తాం. ఇబ్రహీంపట్నంలో ఇప్పటికే పలుమార్లు హెల్మెట్ ధరించని వారికి అవగాహన కూడా కల్పిస్తున్నాం. హెల్మెట్ ధరించకుండా రోడ్లపై ప్రయాణం చేస్తే సహించేదిలేదు.

- గురునాయుడు,
ట్రాఫిక్ సీఐ ఇబ్రహీంపట్నం

మాట్లాడుతున్న కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

బీటీ రోడ్ల మరమ్మతులకు నిధులు

ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

ఆమనగల్లు, జనవరి 28: కల్వకుర్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే నా ధ్యేయమని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి అన్నారు. పేద ప్రజలకు ప్రజా సంక్షేమ పథకాలు అందించి ఆదుకోవడమే నా సంకల్పమని ఆయన పేర్కొన్నారు. ఆమనగల్లులోని ఓ గార్డెన్‌లో మంగళవారం రాష్ట్ర కాలుష్యనియంత్రణ బోర్డు సభ్యుడు ఠాగూర్ బాలాజీసింగ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సింహ, ముఖ్యనాయకులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలను అమలు చేస్తుందన్నారు. ఆమనగల్లు, కడ్తాల్, తలకొండపల్లి, మాడ్గుల్ మండలాల్లో ఆయా గ్రామాలకు 9 బీటీ రోడ్ల మరమత్కులకు ఎంఆర్ఆర్ నిధులు 15,59,40,000 మంజూరయ్యాయని తెలిపారు. ఆమనగల్లు మండలం పోలేపల్లి గేటు నుంచి మంగళికుంటతండా వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి రూ. కోటి, కడ్తాల్ మండలం బాలాజీనగర్‌తండా నుంచి రేకులకుంటతండా వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి రూ. 93.10 లక్షలు, తలకొండపల్లి మండలం గట్టిప్పలపల్లి నుంచి జూలపల్లి వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి రూ.2.41కోట్లు, చింతలపల్లి నుంచి మెదక్‌పల్లి వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి రూ. 1.96 కోట్లు, తలకొండపల్లి నుంచి రావిచేడ్ వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి రూ.1.90 కోట్లు, మాడ్గుల్ మండలం ఇర్విన్ నుంచి కుర్మేడ్ గేటు వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి రూ. 2.40 కోట్లు, మాడ్గుల్ మండలం అందుగుల్ బీటీ రోడ్డు నిర్మాణానికి రూ.1.80 కోట్లు మంజూరైనట్లు ఆయన ప్రకటించారు. జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యుడు ఆచారి తనపై విమర్శలు చేయడం మానుకుని కల్వకుర్తి నియోజకవర్గ అభివృద్ధికి కలిసి రావాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సింహ, ఏఎంసీ వైస్ చైర్మన్ భాస్కర్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ కేశవరెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ కిషన్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ శ్రీనివాస్ రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్లు శ్రీశైలం, రవీందర్, జిల్లా, మండల అధ్యక్షుడు జగన్, ప్రభాకర్ రెడ్డి, బీచ్యానాయక్, పట్టణ అధ్యక్షుడు మానయ్య, జిల్లా, మండల నాయకులు కేశవులు, శ్రీనివాస్‌రెడ్డి, అంజన్‌రెడ్డి, రఘురాములు, డేవిడ్, కృష్ణానాయక్, కేఎన్ఆర్ సేవాదళం అధ్యక్షుడు మెకానిక్‌బాబా, రహీం, ఖాదర్, కరీం, అలీం, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీకాంత్, ఫరీద్, వాటర్‌బాబా, మహేశ్, నాజర్, కుమార్‌గౌడ్ పాల్గొన్నారు.

ప్రమాద రహిత సమాజాన్ని నిర్మిద్దాం

ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

ర్యాలీని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

షాద్‌నగర్‌టౌన్, జనవరి 28: ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమ నిబంధనలను పాటిస్తూ ప్రమాద రహిత సమాజాన్ని నెలకొల్పడంలో భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పిలుపునిచ్చారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా మంగళవారం షాద్‌నగర్ ఆర్టీవో వాసు ఆధ్వర్యంలో పట్టణంలోని మినీ స్టేడియం నుంచి ఆర్టీవో కార్యాలయం వరకు నిర్వహించిన అవగాహన ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వేగం కన్నా.. ప్రాణం ఎంతో విలువైందని, ట్రాఫిక్ నిబంధనలను పాటించకుండా ఎంతో మంది రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నారన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ సదానందం, ఏసీపీ రంగస్వామి, సీఐ విజయ్‌కుమార్, ఆర్టీవో వాసు మాట్లాడుతూ ప్రతి వాహనదారుడు కచ్చితంగా ట్రాఫిక్ నియమ నిబంధనలను పాటించాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ రవీందర్‌నాయక్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్‌ఖాన్, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

పేదల సమస్యలు పరిష్కరించాలి

చేవెళ్లటౌన్: సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

చేవెళ్లటౌన్, జనవరి 28: మండల కేంద్రంలో మంగళవారం నియోజకవర్గ కార్యదర్శి రామస్వామి ఆధ్వర్యంలో సీపీఐ జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి గొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ ప్రభుత్వం పేదల సమస్యను పరిష్కరిండానికి చొరవ చూపాలని అన్నారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి జంగయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రవీంద్ర చారి, రాష్ట్ర సమితి సభ్యుడు పర్వతాలు, యాదిరెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు ప్రభు లింగం, శేఖర్‌రెడ్డి, రామకృష్ణ, చేవెళ్ల, షాబాద్, మొయినాబాద్, శంకర్‌పల్లి సీపీఐ మండల కార్యదర్శి సత్తిరెడ్డి, శ్రీనివాస్, జంగయ్య, సుధీర్, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి సత్యనారాయణచారి, చందు పాల్గొన్నారు.

బాధితులకు న్యాయం చేయాలి

చేవెళ్లరూరల్ : గిరిజన భూ బాధితులకు న్యాయం జరిగేవరకు పోరాటం కొనసాగుతుందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంశివరావు అన్నారు. శంకర్‌పల్లి మండల పరిధి మోకిలా, వెలిమల తండాలో పలు రియల్ ఎస్టేట్ కంపెనీలు లంబాడా, గిరిజనులకు సంబంధించిన 80 ఎకరాల బిలాదాఖల భూములు ఆక్రమించుకోవడంతో గిరిజనులు చేపట్టిన రిలే దీక్షలు మంగళవారానికి 18వ రోజుకు చేరాయి. ఈ దీక్షకు ఎమ్మెల్యే సాంశివరావు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గిరిజనులు భూములకోసం చేస్తున్న పోరాటం న్యాయబద్ధమైందని, ప్రభుత్వం స్పందించి బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని డిమాండ్ చేశారు. దీక్షలో రవి, శంకర్, బాబు, బాలు, శంకరమ్మ, రెడ్యా లక్ష్మణ్, గోపాల్, చందర్, మోహన్, లక్ష్మణ్, గోమా, బాల్‌రాజు, నహీం, సుధాకర్, నర్సింహా చారి, మల్లేశ్, కొండకల్ మాజీ వార్డు సభ్యుడు, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు మర్రివాగు రాజు పాల్గొన్నారు.

పురపాలక సంఘం కార్యాలయంగా మార్చిన చేవెళ్ల పంచాయతీ కార్యాలయం

పురపాలక సంఘం కార్యాలయం ఏర్పాటు

చేవెళ్లటౌన్, జనవరి 28: చేవెళ్లను మున్సిపాలిటీగా ప్రభుత్వం ప్రకటించడంతో పాటు జీవో విడుదల చేసింది. దీంతో చేవెళ్లలో నూతన మార్పు చోటుచేసుకున్నది. అందులో భాగంగానే అధికారులు పదవీ బాధ్యతలు చేపట్టడంతో పాటు మంగళవారం చేవెళ్ల గ్రామ పంచాయతీ కార్యాలయం పేరును అధికారులు తొలగించి చేవెళ్ల పురపాలక సంఘం కార్యాలయంగా మార్చారు.

పాఠశాల పునర్నిర్మాణానికి చేయూత

షాద్‌నగర్‌టౌన్, జనవరి 28: ఫరూఖ్‌నగర్ మండలం చిన్న చిల్కమర్రి ప్రభుత్వ పాఠశాల పూర్తిగా శిథిలావస్థకు చేరడంతో పాఠశాల పునర్నిర్మాణానికి పాఠశాల పూర్వవిద్యార్థులు ముందుకొచ్చారు. ప్రధానోపాధ్యాయుడు కృష్ణయ్య పాఠశాల పునర్నిర్మాణం కోసం దాతలు ముందుకురావాలని పిలుపునివ్వడంతో మంగళవారం దాతలు కొత్త చంద్రశేఖర్ రూ. లక్ష, మాజీ సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి రూ. లక్షా1000, యాదగిరి రూ. 21వేలు, సత్యం రూ. 21వేలు, నర్సింహారెడ్డి, యాదయ్య రూ.18వేల చొప్పున, పెంటయ్య, నర్సింహ, శ్రీశైలం ఒక్కొకరూ రూ. 5వేలు, భూపతిరెడ్డి, వీరయ్య రూ 3వేల చొప్పున, శ్రీనివాస్ రూ. 2500, దశరథ్ రూ. 2500, మహేశ్ రూ. 2వేల చొప్పున అందించారని తెలిపారు.

ప్రధానోపాధ్యాయులకు ఓరియంటేషన్

చేవెళ్లటౌన్, జనవరి 28: మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో చేవెళ్ల డివిజన్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులకు మంగళవారం సర్వీస్ రూల్స్, ఇన్‌కం ట్యాక్స్ పై ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా డీఈవో సుశీందర్‌రావు హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల డివిజన్ అధ్యక్షుడు జీహెచ్ఎం ఖానాపూర్ వెంకటయ్య, జయసింహారెడ్డి, చేవెళ్ల, మొయినాబాద్, షామాద్ ఎంఈవోలు పాల్గొన్నారు.

రోడ్డు పనుల పరిశీలన

కేశంపేట, జనవరి 28: షాద్‌నగర్ – కేశంపేట రహదారిరోడ్డు నిర్మాణ పనులను కేశంపేట గ్రామస్తులు మంగళవారం పరిశీలించారు. రహదారికి మరమ్మతులు చేయడం ఆనందంగా ఉందని, త్వరగా పనులు పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో స్థానిక నేతలు శ్రీధర్‌రెడ్డి, సునీల్, మహేష్ పాల్గొన్నారు.

రహదారి నిర్మాణ పనులు పరిశీలిస్తున్న స్థానికులు

రాజకీయ ఉనికి కోసమే ఆరోపణలు

కాంగ్రెస్ నాయకుల విమర్శలపై బీఆర్ఎస్ నేతల మండిపాటు

షాద్‌నగర్ పట్టణంలో విలేకరులతో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

షాద్‌నగర్, జనవరి28: పదేండ్లలో నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్యయాదవ్ ఎంతో అభివృద్ధి చేస్తే కాంగ్రెస్ నేతలకు కనిపించలేదా అని బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఎంఎస్. నటరాజన్, గ్రంథాలయ మాజీ చైర్మన్ లక్ష్మీనర్సింహారెడ్డి, బీఆర్ఎస్ యువజన విభాగం నాయకుడు అశోక్ మండిపడ్డారు. షాద్‌నగర్ నియోజకవర్గ అభివృద్ధిపై కాంగ్రెస్ నాయకులు చేసిన విమర్శలను తిప్పికొడుతూ మంగళవారం షాద్‌నగర్ బీఆర్ఎస్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. రాజకీయ ఉనికి కోసం విమర్శలకు పాల్పడుతున్నారని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రూ. 12 కోట్ల నిధులను మంజూరు చేయించి పాలిటెక్నిక్ కళాశాలను అంజయ్యయాదవ్ ఏర్పాటు చేయించారన్నారు. లింగారెడ్డిగూడ గ్రామ పంచాయతీ 5 ఎకరాల భూమిని కేటాయిస్తే ఆరోపణలు చేయడం సరికాదన్నారు. అంజయ్యయాదవ్ డబ్బులు ఇవ్వకుండా కాంట్రాక్టర్‌తో పనిచేయించారని విమర్శించే ముందు వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలని హితవు పలికారు. షాద్‌నగర్ పట్టణంలో మున్సిపల్ భవనం, గ్రంథాలయ, ఆడిటోరియం, 100 పడకల దవాఖాన, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, విశ్రాంతి భవనంలతో పాటు పంచాయతీ భవనాలు, శ్మశాన వాటికలు, అంగన్‌వాడీ, పాఠశాలలు, మహిళా సంఘాల భవనాలు నిర్మించింది నిజం కదా ? అని ప్రశ్నించారు. ప్రజలకు సేవ చేయాలే తప్పా, ఇతర పార్టీల నాయకులపై విమర్శలు చేయడం కాదన్నారు. ఇప్పటికైనా చిల్లర రాజకీయాలకు స్వస్తి పలికి అభివృద్ధిపై బహిరంగ చర్చకు సిద్ధంగా ఉండాలని సవాల్ విసిరారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు రవియాదవ్, శ్రీకాంత్, గడ్డయాదవ్, రాజశేఖర్ పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణను వెంటనే అమలు చేయాలి

మాడ్గుల, జనవరి 28 : ఫిబ్రవరి 7న హైదరాబాద్‌లో ఎమ్మార్పీఎస్ అధినేత, పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు నిర్వహించబోయే వెయ్యి గొంతులు.. లక్ష డప్పుల కార్యక్రమానికి ప్రజలు భారీ ఎత్తున తరలి రావాలని మాడ్గుల మండల ఎమ్మార్పీఎస్ ఇన్‌చార్జి కట్ట జగన్ మాదిగ పిలుపునిచ్చారు. మంగళవారం మండల పరిధిలోని నల్లచెరువు గ్రామంలో గ్రామస్తులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణను ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం గ్రామ నాయకులను ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు సన్మానించారు. కార్యక్రమంలోని బీఆర్ఎస్ నాయకులు రెడ్డి కృష్ణారెడ్డి, ఉపసర్పంచ్ మల్లయ్య, కాంగ్రెస్ నాయకులు వెంకటేశ్, రెడ్డి వెంకట్‌రెడ్డి, బీజేపీ నాయకులు తిరుపతిరెడ్డి, జంగయ్య, ఈశ్వర్, మహేశ్, అంజయ్య, ఎల్లయ్య, అనుమంతు, జంగయ్య, శివ, యాదయ్య, నారయ్య, శేషాద్రి, రాజు, మల్లయ్య, రమేశ్ పాల్గొన్నారు.

ఘనంగా ఆత్మీయ సమ్మేళనం

హైదరాబాద్‌లోని రోసరీ కన్వెంట్ హైస్కూల్‌లో 1974-75 విద్యా సంవత్సరంలో పదో తరగతి పూర్తి చేసిన పూర్వ విద్యార్థులు మంగళవారం మండల పరిధిలోని పెద్దమంగళారంలో గోల్డెన్ జూబ్లీ వేడుకలను ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా నాటి జ్ఞాపకాలు గుర్తు చేసుకున్నారు.

- మొయినాబాద్, జనవరి 28

ఇంజాపూర్ గౌడ సంఘం కార్యవర్గం

తుర్కయాంజాల్, జనవరి 28 : తుర్కయాంజాల్ మున్సిపాలిటీ పరిధి ఇంజాపూర్ గౌడ సంఘం కార్యవర్గాన్ని మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఎన్నుకున్నారు. ఇంజాపూర్ గౌడ సంఘం అధ్యక్షుడిగా పాపయ్య, ఉపాధ్యక్షుడిగా భిక్షపతి, కార్యదర్శిగా శంకరయ్య, డైరెక్టర్లుగా లక్ష్మమ్మ, అరుణను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడిగా ఎన్నికైన పాపయ్య మాట్లాడుతూ గౌడ సంఘం అభ్యున్నతికి కృషి చేస్తానని తెలిపారు.

రాష్ట్ర మార్క్‌ఫెడ్ చైర్మన్‌కు సన్మానం

కడ్తాల్, జనవరి 28: తెలంగాణ రాష్ట్ర మార్క్‌ఫెడ్ చైర్మన్ గంగారెడ్డిని మంగళవారం బీఆర్ఎస్ నాయకుడు శ్రీను ఆధ్వర్యంలో నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. సకాలంలో రైతులకు విత్తనాలు, ఎరువులను అందజేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయనను కోరినట్లు నాయకులు తెలిపారు. ఫెర్టిలైజర్ దుకాణాల్లో విత్తనాలను అధిక ధరలకు విక్రయించకుండా చర్యలు చేపట్టాలన్నారు. గంగారెడ్డిని కలిసిన వారిలో మాజీ ఎంపీటీసీ రమేశ్, నాయకులు రాములుగౌడ్, సాయిలుయాదవ్ ఉన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

యాచారం, జనవరి28: విద్యుత్ మరమ్మతుల దృష్ట్యా మండలంలోని నందివనపర్తి 33కేవీ సబ్‌స్టేషన్ పరిధిలోని ప్రాంతాలకు బుధవారం ఉదయం 10 నుంచి సాయంత్రం 5గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేయనున్నట్లు విద్యుత్ శాఖ అధికారులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. నందివనపర్తి ఇండస్ట్రియల్ ఫీడర్, నందివనపర్తి, నజ్జిక్‌సింగారం, బొల్లిగుట్ట తండా, కొమ్మో